కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

# నామ రామాయణం

శ్రీరస్తు

## - భావార్థముతో -

శుభమస్తు



అవిఘ్నమస్తు

కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A., గౌతమీనగర్,3వ లైను,
కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/

Kiron Type Institute

-=-=-=-=-=-=-=-

చరితం రఘునాధస్య శతకోటి ప్రవిస్తరం।
ఏకైక మక్షరం పుంసాం మహా పాతక నాశనం॥

శ్రీరామచంద్రుని చరిత్రము శతకోటి శ్లోకములలో గానం చేయబడినది. అందులోని ప్రతి అక్షరం మహా పాపరాశిని నశింప జేయును. మొత్తము రామాయణమును "నామ రామాయణము" అను పేరుతో సంక్షిప్తంగా గేయ రూపంలో పాడుకుందుకు వీలుగా రూపొందించ బడినది. దీనిని భక్తి శ్రద్ధలతో పఠించుట వలన పూర్తి రామాయణమును పఠించిన ఫలము లభించును. నిత్యము పఠించుట వలన సమస్త పాపరాశి నశించిపోవును. మానవ జన్మ తరించి తీరును.

-=-=-=-=-=-=-=-

# నామ రామాయణమ్

ఇందులో 108 శ్లోకాలు ఉన్నాయి, వీటిని 7 అధ్యాయాలుగా విభజించారు. (1) బాలకాండ, (2) అయోధ్యకాండ, (3) అరణ్యకాండ, (4) కిష్కింధకాండ, (5) సుందరకాండ, (6) యుద్ధకాండ, (7) ఉత్తరకాండ. ప్రతి కాండ రాముడి జీవితం లోని ఒక నిర్దిష్ట కాలాన్ని కాలక్రమానుసారం వ్యవహరిస్తుంది.

## ॥ బాలకాండ ॥

01. శుద్ధ బ్రహ్మ పరాత్పర రామ।

పవిత్రమైన వేదాలను చక్కగా అభ్యసించిన సర్వాంతర్యామి అయిన రామ.

02. కాలాత్మక పరమేశ్వర రామ।

కాలాత్ముకుడైన పరమేశ్వరతత్వమును కలిగిన రామ.

03. శేషతల్ప సుఖనిద్రిత రామ।

ఆదిశేషుని పడకగా చేసుకొని సుఖంగా నిద్రించే రామ.

04. బ్రహ్మాద్యమర ప్రార్థిత రామ।

బ్రహ్మ మరియు దేవతలచే ప్రార్థింపబడే రామ.

05. చండకిరణ కుల మండన రామ।

ప్రచండుడైన సూర్యుని వంశంలో జన్మించిన రామ.

06. శ్రీమద్దశరధ నందన రామ।

పూజ్యుడైన దశరధునికి కుమారుడిగా ఆనందం కలిగించిన రామ.

07. కౌసల్యాసుఖ వర్ధన రామ।

కౌసల్యా దేవి పెంపకంలో సుఖంగా పెరిగిన రామ.

08. విశ్వామిత్ర ప్రియ ధన రామ।

విశ్వామిత్రునకు అత్యంత ప్రియ శిష్యుడైన రామ.

09. ఘోరతాటకా ఘాతక రామ।

భయంకరమైన తాటకిని (రాక్షసి) సంహరించిన రామ.

10. మారీచాది నిపాతక రామ।

మారీచాది రాక్షసులను నేలమట్టం చేసిన రామ.

11. కౌశిక మఖ సంరక్షక రామ।

కౌశిక మహర్షి యొక్క యజ్ఞాన్ని సంరక్షించిన రామ.

12. శ్రీమదహల్యోద్ధారక రామ।

అహల్యను శాప విముక్తిరాలిని చేసిన రామ.

13. గౌతమ ముని సంపూజిత రామ।

గౌతమ మహర్షిచే పూజింపబడిన రామ.

14. సురముని వరగణ సంస్తుత రామ।

దేవతలు, మునులందరిచే సేవించబడే రామ.

15. నావిక ధావిత మృదుపద రామ।

సున్నితమైన పాదాలచే గుహుని పడవను పవిత్రం చేసిన రామ.

16. మిథిలాపుర జన మోహక రామ।

మిథిలా నగర ప్రజలందరిచే ప్రేమించబడిన రామ.

17. విదేహ మానస రంజక రామ।

సీతాదేవి మనస్సును సంతోషపెట్టిన రామ.

18. త్ర్యంబక కార్ముక భంజక రామ।

శివ ధనుస్సును విరిచిన రామ.

19. సీతార్పిత వర మాలిక రామ।

స్వయంవరంలో సీతాదేవి చేత మెడలో వరమాల వేయబడిన రామ.

20. కృతవైవాహిక కౌతుక రామ।

సీతను వివాహం చేసుకుని సంతోషంగా ఉన్న రామ.

21. భార్గవ దర్ప వినాశక రామ।

పరశురాముడి అహాన్ని నాశనం చేసిన రామ.

22. శ్రీమదయోధ్యా పాలక రామ।

అయోధ్యా రాజ్యాన్ని పరిపాలించే రామ.

01. శుద్ధ బ్రహ్మ పరాత్పర రామ।

పవిత్రమైన వేదాలను చక్కగా అభ్యసించిన సర్వాంతర్యామి అయిన రామ.

02. కాలాత్మక పరమేశ్వర రామ।

కాలాత్ముకుడైన పరమేశ్వరతత్వమును కలిగిన రామ.

## ॥ అయోధ్యాకాండ ॥

23. అగణిత గుణ గణ భూషిత రామ।

లెక్కలేనన్ని సద్గుణాలను ఆభరణంగా చేసుకున్న రామ.

24. అవనీ తనయా కామిత రామ।

భూదేవి కుమార్తె అయిన సీత కోరిన రామ.

25. రాకాచంద్ర సమానన రామ।

సూర్య చంద్రులు తానే అయిన రామ।

26. పితృవాక్యాశ్రిత కానన రామ।
తండ్రి మాటలను అనుసరించి అడవికి వెళ్ళిన రామ.

27. ప్రియగుహ వినివేదితపద రామ।
గుహుని మాటలను మన్నించి ప్రియమైన సేవకుడిగా అతనిని తరింప చేసిన రామ.

28. తత్క్షాలిత నిజమృదుపద రామ।
నీ పాదములు కడిగినంతనే పాపాలు తొలగించే రామ.

29. భరద్వాజ ముఖానందక రామ।
భరద్వాజ మహర్షి యొక్క ముఖాన్ని ఆనందంతో ప్రకాశవంతం చేసిన రామ.

30. చిత్రకూటాద్రి నికేతన రామ।
చిత్రకూట పర్వతాన్ని తన నివాసంగా చేసుకున్న రామ.

31. దశరథ సంతత చింతిత రామ।
దశరథుని వంశంలో గొప్ప వాడైన రామ.

32. కైకేయీతనయార్థిత రామ।
కైకేయి కుమారుడు భరతుడు చేత ప్రార్థింపబడిన రామ.

33. విరచిత నిజ పితృకర్మక రామ।
తండ్రి యొక్క పితృకర్మలను యథావిధిగా నిర్వర్తించిన రామ.

34. భరతార్పిత నిజ పాదుక రామ।
భరతుడికి తన పాదుకలు (చెక్క చెప్పులు) ఇచ్చిన రామ.

01. శుద్ధ బ్రహ్మ పరాత్పర రామ।
పవిత్రమైన వేదాలను చక్కగా అభ్యసించిన సర్వాంతర్యామి అయిన రామ.

కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

02. కాలాత్మక పరమేశ్వర రామ।

కాలాత్ముకుడైన పరమేశ్వరతత్వమును కలిగిన రామ.

## ॥ అరణ్యకాండ ॥

35. దండకావన జన పావన రామ।

దండకారణ్యంలోని ప్రజలను రక్షించిన రామ।

36. దుష్ట విరాధ వినాశన రామ।

దుష్ట రాక్షసుడు విరాధను నాశనం చేసిన రామ.

37. శరభంగ సుతీక్ష్ణార్చిత రామ।

శరభంగ మరియు సుతీక్షన మహర్షిచే స్తుతింపబడిన రామ.

38. అగస్త్యానుగ్రహ వర్ధిత రామ।

అగస్త్య మహర్షి యొక్క అనుగ్రహమును పొందిన రామ.

39. గృధ్రాధిప సంసేవిత రామ।

గరుత్మంతునిచే పూజింపబడిన రామ.

40. పంచవటీ తట సుస్థిత రామ।

నది ఒడ్డున పంచవటిని నివాసంగా చేసుకున్న రామ.

41. శూర్పణఖార్తి విధాయక రామ।

శూర్పణఖకు ఆవేదనను కలిగించిన రామ.

42. ఖర దూషణ ముఖసూదక రామ।

ఖర, ధూషణాదులను సంహరించిన రామ.

43. సీతా ప్రియ హరిణానుగ రామ।

సీతకు ప్రియమైన బంగారు జింకను అనుసరించిన రామ.

కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

44. మారీచార్తి కృతాశుగ రామ।
జింక రూపంలో ఉన్న మారీచుని సంహరించిన రామ.

45. వినష్ట సీతాం వేషక రామ।
పోగొట్టుకున్న సీతకై నిరంతరం అన్వేషించిన రామ.

46. గృధ్రాధిప గతి దాయక రామ।
జటాయువుకు విముక్తి కలిగించిన రామ.

47. కబంధ బాహు చ్ఛేదన రామ।
కబంధుడైన రాక్షసుడి చేతులను విరగొట్టిన రామ.

48. శబరీ దత్త ఫలాశన రామ।
శబరి ఇచ్చిన పండ్లను ప్రీతితో స్వీకరించిన రామ.

01. శుద్ధ బ్రహ్మ పరాత్పర రామ।
పవిత్రమైన వేదాలను చక్కగా అభ్యసించిన సర్వాంతర్యామి అయిన రామ.

02. కాలాత్మక పరమేశ్వర రామ।
కాలాత్ముకుడైన పరమేశ్వరతత్వమును కలిగిన రామ.

## ॥ కిష్కింధాకాండ ॥

49. హనుమత్సేవిత నిజపద రామ।
హనుమంతుడుచే నిత్యం పూజింపబడే రామ.

50. నత సుగ్రీవాభీష్టద రామ।
సుగ్రీవుని కోర్కెను నెరవేర్చిన రామ.

51. గర్వత వాలి సంహారక రామ।
వాలి యొక్క అహంకారాన్ని సంహరించిన రామ.

Kiron Type Institute

52. వానర దూత ప్రేషక రామ।
హనుమంతునిచే కీర్తింపబడిన రామ.

53. హితకర లక్ష్మణ సంయుత రామ।
తన క్షేమం కోరే లక్ష్మణునితో కూడియున్న రామ.

01. శుద్ధ బ్రహ్మ పరాత్పర రామ।
పవిత్రమైన వేదాలను చక్కగా అభ్యసించిన సర్వాంతర్యామి అయిన రామ.

02. కాలాత్మక పరమేశ్వర రామ।
కాలాత్ముకుడైన పరమేశ్వరతత్వమును కలిగిన రామ.

## ॥ సుందరకాండ ॥

54. కపివర సంతత సంస్మృత రామ।
వానర వంశాన్ని ఉద్ధరించిన రామ.

55. తద్గతి విఘ్న ధ్వంసక రామ।
కపి వంశాన్ని బాధ పెట్టిన వారిని నాశనం చేసిన రామ.

56. సీతా ప్రాణా ధారక రామ।
సీతాదేవికి ప్రాణ సమానమైన రామ.

57. దుష్ట దశానన దూషిత రామ।
చెడ్డవాడైన పది తలలు కలిగిన రావణుడిని నిందించిన రామ.

58. శిష్టహనూమ ద్భూషిత రామ।
మంచివాడైన హనుమంతునిచే పూజింపబడే రామ.

59. సీతా వేదిత కాకావన రామ।
సీతకు బాధ కలిగించిన కాకాసురునికి బుద్ధి చెప్పిన రామ.

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

60. కృత చూడామణి దర్శన రామ।
పోగొట్టుకున్న చూడామణిని తిరిగి చూసిన రామ.

61. కపివర వచనాశ్వాసిత రామ।
వానరులందరిచే నిత్యం స్మరింపబడే రామ.

01. శుద్ధ బ్రహ్మ పరాత్పర రామ।
పవిత్రమైన వేదాలను చక్కగా అభ్యసించిన సర్వాంతర్యామి అయిన రామ.

02. కాలాత్మక పరమేశ్వర రామ।
కాలాత్ముకుడైన పరమేశ్వరతత్వమును కలిగిన రామ.

## ॥ యుద్ధకాండ ॥

62. రావణ నిధన ప్రస్థిత రామ।
రావణుని లంకా నగరం నుండి వెళ్లగొట్టిన రామ.

63. వానరసైన్య సమావృత రామ।
వానర సైన్యంలో కలసియున్న రామ.

64. శోషితసరిదీశార్థిత రామ।
రామ బాణంతో సముద్రాన్ని భయపెట్టిన రామ.

65. విభీషణాభయ దాయక రామ।
విభీషణునకు భయం తొలగించి ధైర్యమునిచ్చిన రామ.

66. పర్వత సేతు నిబంధక రామ।
కొండ రాళ్ళ ద్వారా సముద్రం మీదుగా వంతెనను నిర్మించిన రామ.

67. కుంభకర్ణ శిరశ్ఛేదక రామ।
యుద్ధంలో కుంభకర్ణుడి యొక్క తలను నరికిన రామ.

Kiron Type Institute

68. రాక్షస సంఘ విమర్ధక రామ।
రాక్షసుల సైన్యాన్ని నాశనం చేసిన రామ.

69. అహి మహి రావణ చారణ రామ।
భయంకరుడైన రావణుని పాదచారుడై పరిగెత్తించిన రామ.

70. సంహృత దశ ముఖ రావణ రామ।
యుద్ధంలో పది తలల రావణుడిని నాశనం చేసిన రామ.

71. విధి భవ ముఖ సుర సంస్తుత రామ।
ఆకాశంలో దేవతలందరిచే స్తుతించబడిన రామ.

72. ఖఃస్థిత దశరథ వీక్షిత రామ।
ఆకాశంలో తండ్రి అయిన దశరథుని చూసిన రామ.

73. సీతా దర్శన మోదిత రామ।
యుద్ధం తరువాత సీతను చూసి సంతోషించిన రామ.

74. అభిషిక్త విభీషణ నత రామ।
పట్టాభిషేకం (లంక రాజుగా) చేయించుకున్న విభీషణునిచే పూజింప బడిన రామ.

75. పుష్పకయానా రోహణ రామ।
పుష్పక విమానం ఎక్కిన రామ.

76. భరద్వాజాభి నిషేవణ రామ।
భరద్వాజ మహర్షిని తిరిగి దర్శించుకున్న రామ.

77. భరత ప్రాణ ప్రియకర రామ।.
భరతుడికి ప్రాణము, ప్రియము అయిన రామ.

78. సాకేతపురీ భూషణ రామ।

అయోధ్యా నగరానికి ఆభరణం వంటి వాడైన రామ.

79. సకల స్వీయ సమానత రామ।

ప్రతి ఒక్కరినీ తన వారిగా సమానంగా చూసే రామ.

80. రత్నలసత్పీఠాస్థిత రామ।

రత్నాలు పొదిగిన బంగారు సింహాసనం మీద కూర్చున్న రామ.

81. పట్టాభిషేకాలంకృత రామ।

పట్టాభిషేకానికై అలంకరింపబడిన రామ.

82. పార్థివ కుల సమ్మానిత రామ।

భూమండలం పై గల రాజులందరిచే పూజింపబడిన రామ.

83. విభీషణార్పితరంగక రామ।

విభీషణునిచే స్తుతింపబడిన రామ.

84. కీశకులానుగ్రహకర రామ।

వానర వంశాన్ని అనుగ్రహించిన రామ.

85. సకల జీవ సంరక్షక రామ।

అన్ని జీవులను సంరక్షించే రామ.

86. సమస్తలోకాధారక రామ।

సమస్త లోకాలను ఉద్ధరించే రామ.

01. శుద్ధ బ్రహ్మ పరాత్పర రామ।

పవిత్రమైన వేదాలను చక్కగా అభ్యసించిన సర్వాంతర్యామి అయిన రామ.

02. కాలాత్మక పరమేశ్వర రామ।

కాలాత్ముకుడైన పరమేశ్వరతత్వమును కలిగిన రామ.

## ॥ ఉత్తరాకాండ ॥

87. ఆగత మునిగణ సంస్తుత రామ।

లెక్కింప శక్యము కానీ ఋషులచే స్తుతింపబడే రామ.

88. విశ్రుత దశకంఠోద్భవ రామ।

అధికంగా రావణునిచే స్తుతింపబడే రామ.

89. సీతాలింగన నిర్వృత రామ।

సీతాదేవి ఆలింగనమును విడిచిపెట్టిన రామ.

90. నీతి సురక్షిత జనపద రామ।

నిజాయితీగా తన సామ్రాజ్యాన్ని నైతిక సూత్రాల ద్వారా (అంటే ధర్మం తప్పకుండా) రక్షించే రామ.

91. విపిన త్యాజిత జనకజ రామ।

అడవిలో సీతాదేవిని విడిచిపెట్టిన రామ.

92. కారిత లవణాసుర వధ రామ।

రాక్షసుడైన లవణాసురుని సంహరించిన రామ.

93. స్వర్గత శంబుక సంస్తుత రామ।

స్వర్గంలో ఉన్న దేవతలందరిచే నిత్యం స్తుతింపబడే రామ.

94. స్వ తనయ కుశలవ నందిత రామ।

తన కుమారులైన కుశలవులకు ఆనందాన్ని కలిగించిన రామ.

95. అశ్వమేధ క్రతు దీక్షిత రామ।.

అశ్వమేధ యాగం కొరకు దీక్ష బూనిన రామ.

96. కాలావేదిత సురపద రామ।

సర్వం తానే అయి దేవతలచే స్తుతింపబడే రామ.

97. అయోధ్యక జన ముక్తిద రామ।

అయోధ్యా నగర ప్రజలందరికి మోక్షాన్ని ప్రసాదించిన రామ.

98. విధి ముఖ విబుధా నందక రామ।

బ్రహ్మ ముఖాలను మరియు ఇతర దేవుళ్ళను ఆనందంతో ప్రకాశవంతం చేసిన రామ.

99. తేజోమయ నిజరూపక రామ।

తేజస్సుతో ప్రకాశించే విష్ణు స్వరూపమైన రామ.

100. సంసృతి బంధ విమోచక రామ।

సంబంధ బాంధవ్యాల నుండి విముక్తి కలిగించే రామ.

101. ధర్మ స్థాపన తత్పర రామ।

ధర్మం తప్పకుండ పరిపాలించే రామ.

102. భక్తి పరాయణ ముక్తిద రామ।

భక్తితో పూజించినంతనే ముక్తిని నిచ్చే రామ.

103. సర్వ చరాచర పాలక రామ।

సకల జీవరాశులను రక్షించే రామ.

104. సర్వ భవామయ వారక రామ।

సమస్త లోకాలు తానైన రామ.

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

105. వైకుంఠాలయ సంస్థిత రామ।

వైకుంఠ నివాసి అయిన రామ.

106. నిత్యానంద పదస్థిత రామ।

శాశ్వత ఆనందమనే పదానికి నిలయమైన రామ.

107. రామ రామ జయ రాజా రామ।

ఓ రామా నీకు విజయం.

108. రామ రామ జయ సీతా రామ।

సీతాదేవి భార్య అయిన ఓ రామా నీకు విజయం.

01. శుద్ధ బ్రహ్మ పరాత్పర రామ।

పవిత్రమైన వేదాలను చక్కగా అభ్యసించిన సర్వాంతర్యామి అయిన రామ.

02. కాలాత్మక పరమేశ్వర రామ।

కాలాత్ముకుడైన పరమేశ్వరతత్వమును కలిగిన రామ.

ఓం సీతా లక్ష్మణ భరత శత్రుఘ్న హనుమత్ సమేత శ్రీరామచంద్రపరబ్రహ్మణే నమః

// ధన్యవాదములు //

రామాయ రామ భద్రాయ రామచంద్రాయ వేదసే।
రఘునాథాయ నాథాయ సీతాయాః పతయే నమః॥

- - - = - - -

శ్రీ రామ రామ రామేతి రమే రామే మనోరమే।
సహస్రనామ తత్తుల్యం రామనామ వరాననే॥

- - - = - - -

Kiron Type Institute

కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్




(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి.–944 044 9650, 994 994 1430)